# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **దీ.23-02-2026** సోమవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసు నందు గల కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కావలసినదిగా కోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 20-02-2026.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/300- దీ.23-01-2026 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానము

**&**

దీ.27-01-2026 మంగళవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/301- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 44వ డివిజన్ కార్పొరేటర్ గారు ఆర్.ఆర్ నగర్ GLSR పాడైన శ్లాబు మార్చుట మరియు ఇతర రిపేర్ వర్క్ చేయవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024 -25 –రేట్ల ప్రకారము రూ.34,12,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | ఆర్ ఆర్ నగర్ GLSR పాడైన శ్లాబు మార్చుటకు మరియు ఇతర రిపేర్ వర్క్ చేయుట. | 34.12 |
| | మొత్తము | 34.12 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.34,12,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ స్టాండింగ్ కమిటీవారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-119549/25)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.277, తేదీ.27-12-2025 నందు వాయిదా వేయడమైనది &***
***స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.284, తేదీ.27-01-2026 నందు వాయిదా వేయడమైనది)***

3/302- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వర్క్ డివిజన్-1 నందు మంచినీటి కుళాయి కనెక్షన్ కు సంబంధించి నీటి కుళాయి కనెక్షన్లు లేకుండ పన్ను వచ్చుచున్నది అని అర్జీలు వచ్చుచున్నవి. ఈ యొక్క అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించగా మంచినీటి కుళాయి కనెక్షన్ లేకుండా పన్నులు వచ్చుచున్నవి అని తెలిసియున్నది.

ఇందుపై నీటి కుళాయి కనెక్షన్ ను ఆన్లైన్లో తొలగించుటకు ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తము చెల్లించిన పిదప మాత్రమే విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో వీలు పడుతుంది అని చెప్పగా నీటి కుళాయి కనెక్షన్ లేకుండా నీటి పన్ను చెల్లించుటకు అర్జీదారులు నిరాకరించియున్నారు.

ఇందు నిమిత్తం పైన తెలిపిన విధంగా వర్క్ డివిజన్-1 పరిధిలోని 6 కనెక్షన్ల లో 4 కనెక్షన్లకు సంబంధించి పంపు లేకుండా పన్ను వచ్చుచున్నది మరియు 1 కనెక్షన్ కి మీటర్ మీద, టాప్ రేట్ మీద రెండు నీటి పన్నులు మరియు 1 కనెక్షన్ కి పంపు కనెక్షన్ తీసివేసినను డిమాండ్ వచ్చుచున్నది సదరు వివరములు ఈ క్రింది పట్టిక లో తెలియచేయటమైనది.

| S.No. | Old Division No. | Name and Address of the Petitioner | Assessment No. | Water Tap Connection HSC No | Date from which water tax is being recieved | Pending Water Tax Dues in Rs. (as on today) | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 27 | Ch.N.V.Durga Prasad, D.No.76-12-2/3A, Dolphin Bar Road, Vijayawada | 1073036997 | 1073030278 | 01/06/2007 | 93,336/- | He is Having Metered Connection with HSC No. 31B/3 and there is No Water tap Non metered Connection but levied Water tax in Demand notice . |
| 2 | 27 | Sri.G.Nageswara Rao, D.No.75-12-50, NH-16, Bhavanipuram, Vijayawada. | 1073000989 | 1073119564 | 01/09/2015 | 75,222/- | Due to construction of Kanaka Durga Flyover water tap connection removed but levied Water tax in Demand notice. |
| 3 | 29 | Marothi Chandra Sekharm, D.No.76-17-823 Urmila Nagar, Bhavanipuram | 1073035929 | 1073077825 | 01/06/2004 | 24,156/- | No Water tap connection but levied Water tax in Demand notice. |
| 4 | 30 | D.Peda Ramulu , D.No.4-30-8/1, Lambadipeta, Vijayawada | 1073017235 | 1073101561 | 01/04/2015 | 13,776/- | No Water tap connection but levied Water tax in Demand notice. |
| 5 | 39 | S.Subramanyam, D.No.11-63-40, Brahmin Street, Vijayawada | 1073023969 | 1073012958 | 01/04/2024 | 17352/- | No Water tap connection but levied Water tax in |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | Demand notice. |
| 6 | 39 | P.Venkata Subba Rao D.No.11-44-2, Kumari Veedhi, Vijayawada | 1073026511 | 107317370 | 01/09/2025 | 2891/ | Water Tap removed but Tax generated for 2nd Quarter of F.Y 2025-2026. |

కావున పైన పట్టికలోని

1) Sl. No. 1 వరకు ప్రస్తుతము ఉన్న నాన్ మీటర్ ట్యాప్ బకాయిలు రద్దు చేసి నీటి పన్ను రాకుండా చేసి మరియు మీటరు పద్ధతి పై బిల్లు ఇచ్చుటకు మరియు

2) Sl. No.2 నుండి 6 వరకు మంచినీటి కుళాయి కనెక్షన్ లేనందున వారికి వచ్చే నీటి పన్నుల బకాయిలను రద్దు చేసి ఇక పై నీటి పన్ను రాకుండా చేయుటకు CDMA వారికిలేఖ పంపుటకు అనుమతి కోరుచూ రాసిన డ్రాఫ్ట్ ప్రియాంబుల్ గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E6-121935/25)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.290, తేది.27-01-2026 నందు వాయిదా వేయడమైనది)***

4/303- విజయవాడ నగరపాలక సంస్థ, ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ తెలిపిన సమాచారము మేరకు, నగరములో వివిధ ప్రదేశములలో పార్కులు ఉద్యానవన శాఖవారు సుందరముగా నిర్వహించుచున్నారు. VMC పరిమితుల్లో రాజీవ్ గాంధీ పార్క్ మరియు ఇతర ముఖ్యమైన పార్కులు సురక్షితమైన వాతావరణం మరియు రక్షణను నిర్వహించడానికి సెక్యూరిటీ గార్డులుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయడానికి నియమించుకోవాలని కోరింది.

సదరు సెక్యూరిటీ గాడ్ లు నిరంతరము పార్కులను, పార్కు ప్రాంగణానికి భద్రతా సేవలను అందించడం కొరకు 18 మంది సిబ్బందిని 12 నెలల కాలము వరకు వారి యొక్క సేవలను వినియోగించు కొనుటకు గాను వేతనములను చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | విషయము | పరిమాణం | నిర్ణయించబడిన వేతనం ఒక షిఫ్ట్/రోజు. రూ. / ఒకరికి | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | VMC రాజీవ్ గాంధీ పార్క్ మరియు ఇతర ముఖ్యమైన పార్కులు సురక్షితమైన వాతావరణం మరియు రక్షణను నిర్వహించడానికి సెక్యూరిటీ గార్డులుగా కాంట్రాక్ట్ పద్ధతిలో భద్రతా నిర్వహణ కొరకు సెక్యూరిటీ గార్డ్లు డిపార్ట్మెంట్ అధికారుల సూచనల మేరకు (18 మంది X 12 నెలలు x 30 రోజులు x రోజుకు / ఒక షిఫ్ట్ కు రూ. 595/- ఒకరికి) | 6480 | 595.00 | 38,55,600.00 |
| | | | | **38,55,600.00** |

| | |
|---|---|
| అదనము ESI @ 3.25% | 1,25,307.00 |
| అదనము EPF @ 13.00% | 5,01,228.00 |
| | 44,82,135.00 |
| మొత్తము | **44,83,000.00** |

కావున పైన పేర్కొనబడిన VMC పరిమితుల్లో రాజీవ్ గాంధీ పార్క్ మరియు ఇతర ముఖ్యమైన పార్కులు సురక్షితమైన వాతావరణం మరియు రక్షణను నిర్వహణ కొరకు 18 మంది సెక్యూరిటీ గార్డ్లు 12 నెలలు పాటు వీరి సేవలు వినియోగించుటకు, వేతనము చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొనిన అంచనా వ్యయం **రూ.44,83,000/-** మంజూరు చేయుటకు మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు గాను ఆమోదము కోరడమైనది.
(ఆర్ సి. వి1-119212/2025)

5/304- విజయవాడ నగరపాలక సంస్థ పరధి లో వున్న జిమ్ లు, స్టేడియము లు, స్విమ్మింగ్ ఫూల్స్ నందు క్రీడా కారులకు శిక్షణ యిచ్చు నిమిత్తము (32) కోచ్ పోస్టులను విజయవాడ నగర పాలక సంస్థ స్థాయి సంఘము వారు ఆమోదించుట జరిగియున్నది. సదరు (32) కోచ్ ల స్థానములో ప్రస్తుతము 27 మంది కోచ్ లు మాత్రమే పనిచేయుట జరుగుచున్నది. (మిగతా (5) కోచ్ పోస్టు లను భర్తీ చేయవలసి యున్నది) సదరు ప్రకియలో భాగముగా క్రీడాకారుల సౌకర్యార్థం నగర పాలక సంస్థ వారి యొక్క సేవలను విడతల వారీగా పొడిగించుట జరుగుచున్నది, ప్రస్తుతము వారి కాల పరిమితి మార్చి 2026 నాటికి ముగియనున్నది.

నగరపాలక సంస్థ ఆధీనం లోని శిక్షణా శిబిరములను నడుపుటకు వీరి యొక్క అవసరము వున్నకారణముగా వీరి యొక్క కాల పరిమితి మరియొక సంవత్సరము అనగా ఏప్రిల్ 2026 నుండి మార్చి 2027 వరకు పొడిగించవలసినదిగాను, మరియు జిమ్ కోచ్, స్విమ్మింగ్ కోచ్, లైఫ్ గార్డ్ మరియు హాకీ కోచ్ గౌరవ వేతనము రూ.15,000/- నుండి 18,000/- పెంపుదల చేయుచూ మొత్తము అందులకు అగు వ్యయము నెలకు రూ. 5,87,000/- చొప్పున మొత్తము 32 మంది కోచ్ లకు సంవత్సరమునకు అగు వ్యయము రూ. 70,44,000/- మంజూరు కోరుచున్న ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘము వారి ముందుంచటమైనది.
(ఆర్సి.స్పోర్ట్స్ /131379/2026)

6/305- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము–వినాయకుని గుడి వెనుక నుండి బొడ్డుబొమ్మ వరకు గల పార్కింగ్ ప్రదేశమునకు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు ఇచ్చుటకుగాను ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) ద్వారా ది.03-01-2026న ఈ-ఆక్షన్ నోటీసును దినపత్రిక నందు ప్రచురించగా, సదరు టెండరు నోటీసు ప్రకారము ది.17-01-2026న ఈ- ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal)ను తెరవగా, ఇద్దరు బిడ్డర్లు దాఖలు చేసియున్నారు మరియు వారి వివరములు, సమర్పించిన డాక్యుమెంట్ల (ఆఫీసు వారిచే సూచించబడిన)ను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

| వ.నెం. | ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు దాఖలు చేసిన బిడ్డర్లు | ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్, బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మరియు చిరునామా, ఫోన్ నంబరు సమర్పించినారా / లేదా |
|---|---|---|
| 1 | M/s.Gammadion Studios, Vijayawada | పై సూచించినవి సమర్పించియున్నారు. |
| 2 | M/s.GMR Enterprises, Vijayawada | పై సూచించినవి సమర్పించియున్నారు. |

పై పట్టిక ప్రకారము, M/s.Gammadion Studios, Vijayawada మరియు M/s.GMR Enterprises, Vijayawada వారు ఆఫీసు వారు సూచించిన డాక్యుమెంట్లను సమర్పించియున్నందున, ఈ-ఆక్షన్ నందు పాల్గొనుటకు అర్హులుగా ప్రకటించడమైనది. తదుపరి, సదరు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు ది.19-01-2026న జరిగిన ఈ-ఆక్షన్ నందు కోట్ చేసిన వివరములను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**<u>కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము–వినాయకుని గుడి వెనుక నుండి బొడ్డుబొమ్మ వరకు గల పార్కింగ్ ప్రదేశము</u>**

**<u>(e-Auction ID No.25421):</u>**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **6** | **7** |
| 1 | M/s.Gammadion Studios, Vijayawada | 41,56,130/- | 41,81,130/-/- | Rs. 10,39,100/- through online | H1 బిడ్డర్ |
| 2 | M/s.GMR Enterprises, Vijayawada | 41,56,130/- | 41,76,130/- | Rs. 10,39,100/- through online | H2 బిడ్డర్ |

పై పట్టిక ప్రకారము, M/s.Gammadion Studios, Vijayawada వారు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు రూ41,81,130/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.25,000/-లు అదనముగా ఉన్నది.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు యిచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము–వినాయకుని గుడి వెనుక నుండి బొడ్డుబొమ్మ వరకు గల పార్కింగ్ ప్రదేశమునకు M/s.Gammadion Studios, Vijayawada గారు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు హెచ్చు మొత్తము రూ.41,81,130/-లు ఆఫర్ చేసినందున, పై తెలిపిన కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారము, GSTని మినహాయించుచూ మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, ఐదు నెలవారీ వాయిదాల మొత్తము రూ.17,42,140/- (రూ.3,48,428/- X 5 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము–వినాయకుని గుడి వెనుక నుండి బొడ్డుబొమ్మ వరకు గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు M/s.Gammadion Studios, Vijayawada గారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది .

(Rc.N2-110023/2024 – E.No.89727)

7/306- విజయవాడ నగర పాలక సంస్థకు **శిల్కో షోరూం ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము** నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ చెన్నుపల్లి రాకేష్, S/o సిహెచ్. భాస్కరరావు వారికి ఒక సంవత్సర కాలము పాటు అనగా ది.01-01-2025 నుండి 31-12-2025 వరకు రూ.15,90,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకిచ్చుటకుగాను ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2024-2025/115, ది.28-12-2024ను చదవడమైనది .

**శిల్కో షోరూం ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము** యొక్క లీజుదారుడు శ్రీ చెన్నుపల్లి రాకేష్, S/o సిహెచ్. భాస్కరరావు గారు లీజు మొత్తము రూ.15,90,000/-లను క్రమ వాయిదాలలో ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించియున్నారు. సదరు **పార్కింగ్ ప్రదేశము** యొక్క లీజు కాలపరిమితి ది.31-12-2025తో ముగిసినందున, ది.01-01-2026 నుండి ఎస్టేట్ విభాగం సిబ్బందిచే పార్కింగ్ ఫీజు వసూలు చేయుట జరుగుచున్నది.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు యిచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, **శిల్కో షోరూం ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము** యొక్క లీజు కాలపరిమితి ది.31-12-2025తో ముగిసినందున, శ్రీ చెన్నుపల్లి రాకేష్, లీజుదారుడు కోరిన విధముగా ప్రస్తుతము చెల్లించుచున్న లీజు మొత్తముపై 11.11% పెంచి రూ.17,66,650/-లు (రూ.15,90,000/- + రూ.1,76,650/-) + IT @ 2%తో కలిపి చెల్లించు పద్ధతి పై మరియు GSTని మినహాయించుచూ, సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.4,41,663/- (రూ.1,47,221/- X 3 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి శ్రీ చెన్నుపల్లి రాకేష్, S/o సిహెచ్. భాస్కరరావు వారికి మరియొక సంవత్సర లీజు పొడిగించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-109855/2025 – E.No.8675)

8/307- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మూడు పార్కింగ్ ప్రదేశములకు అప్ సెట్ ప్రాతిపదిక మార్గదర్శకములు ననుసరించి లెక్కించిన అప్ సెట్ వాల్యూ ను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

| వ. నెం. | పార్కింగ్ ప్రదేశము | విస్తీర్ణము (చ.అడుగుల లో) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్, గద్దబొమ్మ మరియు వస్త్రలత వెనుక క్యాంటీన్ రోడ్ పార్కింగ్ ప్రదేశము | 40,922 | 49,44,395/- |
| 2 | గోవిందరాజుల మార్కెట్ పార్కింగ్ ప్రదేశము | 4,872 | 14,99,985/- |
| 3 | బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము | 8,429 | 2,77,499/- |

పై పట్టికలో తెలిపిన పార్కింగ్ ప్రదేశములకు ఐదు సార్లు టెండర్లు పిలువడమైనది. అందుపై, కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్, గద్దబొమ్మ మరియు వస్త్రలత వెనుక క్యాంటీన్ రోడ్ పార్కింగ్ ప్రదేశము మరియు గోవిందరాజుల మార్కెట్ పార్కింగ్ ప్రదేశము నకు 5సార్లు మరియు బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశమునకు 6సార్లు టెండర్లు పిలిచినప్పటికీ టెండర్లలో ఎవరూ పాల్గొననందున, కమీషనరు గారు ఆమోదముతో నిర్ణయించిన అద్దె విలువలను సవరించుటకు సూచనల కొరకు టెండరు కమిటీకి పంపడమైనది.

అందుపై, టెండరు కమిటీ వారు కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్, గద్దబొమ్మ మరియు వస్త్రలత వెనుక క్యాంటీన్ రోడ్ పార్కింగ్ ప్రదేశము మరియు గోవిందరాజుల మార్కెట్ పార్కింగ్ ప్రదేశములకు అప్ సెట్ వాల్యూ 15% మరియు బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశమునకు అప్ సెట్ వాల్యూ 25% తగ్గించుటకు సూచించియున్నారు. సదరు వివరములు ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

| వ. నెం. | పార్కింగ్ ప్రదేశము | విస్తీర్ణము (చ.అడుగుల లో) | మునుపటి అప్ సెట్ వాల్యూ (రూ.లలో) | ప్రతిపాదిత తగ్గింపు శాతం | తగ్గింపు మొత్తము (రూ.లలో) | సవరించిన అప్ సెట్ వాల్యూ (రూ.లలో) |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | (4-6 = 7) |
| 1 | కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్, గద్దబొమ్మ మరియు వస్త్రలత వెనుక క్యాంటీన్ రోడ్ పార్కింగ్ ప్రదేశము | 40,922 | 49,44,395/- | 15% | 7,41,659/- | 42,02,736/- |
| 2 | గోవిందరాజుల మార్కెట్ పార్కింగ్ ప్రదేశము | 4,872 | 14,99,985/- | 15% | 2,24,998/- | 12,74,987/- |
| 3 | బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము | 8,429 | 2,77,499/- | 25% | 69,375/- | 2,08,124/- |

కావున ,టెండరు కమిటీ వారి సూచనలు అనుసరించి, కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్, గద్దబొమ్మ మరియు వస్త్రలత వెనుక క్యాంటీన్ రోడ్ పార్కింగ్ ప్రదేశము మరియు గోవిందరాజుల మార్కెట్ పార్కింగ్ ప్రదేశములకు అప్ సెట్ వాల్యూ 15% మరియు బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశమునకు అప్ సెట్ వాల్యూ 25% తగ్గించి పై పట్టికలో Col.No.7లో చూపిన మొత్తమును అప్ సెట్ వాల్యూగా నిర్ణయించి టెండర్లు పిలుచు విషయమై స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-110021/2024 – E.No.98306)

9/308- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ 3 ఇంజనీరింగ్ సెక్షన్ పరిధిలోని పలు వార్డులలో దిగువ తెలిపిన కారణములతో నీటి కుళాయి కనెక్షన్లు మరియు సీవరేజి కనెక్షన్లు పన్నులు తొలగించుట.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సర్కిల్ 3నందు మంచినీటి కుళాయి కనెక్షన్లకు సంబంధించి నీటి కుళాయి కనెక్షన్లు లేకుండాపన్ను వచ్చుచున్నవిమరియు మీటర్ కనెక్షన్ తీసుకొనుట వలన పాత పన్ను మరియు కొత్త మీటర్ మీదను కలిపి రెండు నీటి పన్నులు వచ్చుచున్నవి. సీవరేజి కనెక్షన్లులేకుండాపన్ను వచ్చుచున్నవి.అని అర్జీలు వచ్చిఉన్నవి.ఈ యొక్క అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించగా మంచినీటి కుళాయిమరియుసీవరేజికనెక్షన్ లేకుండా పన్ను వచ్చుచున్నది అని తెలిసియున్నది.

నగరపాలక సంస్థ పన్నుల డేటా బేస్ నందు పైన తెలిపినపన్నులు విధించబడినవి. పైన తెలిపినటువంటి వివిధ కారణముల చేతచాలా కాలము నుండి వసూలు కాకుండా ఉన్నవి. ప్రస్తుతం G.O.Ms.No.198,dt.24-11-2020 ప్రకారం రెంటల్ వాల్యూ సిస్టం నుండి కాపిటల్ వాల్యూ సిస్టంకు మార్పు చేయుటకు గాను ఆఫీసు రికార్డులనందు డేటా వ్యారిఫికేషన్ చేసుకొనవలసినదిగా CDMA వారు సూచించినందున. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారం కమిషనర్ గారు,తమ అభిప్రాయముతో వసూలుకు సాధ్యము కాని పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో రద్దు పరచవచ్చును.కావున వసూలుకు సాధ్యము కాని ఇండ్ల తాలూకా అసెస్మెంట్లుయొక్క వాటర్ టాప్ ,మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్లు.ఈ క్రింద పట్టిక నందు చూపిన విధముగా కలవు.

| Particulars | No of Connections | AMOUNT |
|---|---|---|
| Water Tap | 5 | 3,22,969/- |
| UGD Connections | 4 | 55,830/- |
| **TOTAL** | 9 | 3,78,799/- |

కావున పైన పట్టిక నందు వసూలుకు సాధ్యము కాని కుళాయి కనెక్షన్లు – 5 నెంబర్లు - రూ 3,22,969/- అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ – 4 నెంబర్లు - రూ 55,830/-, మొత్తం 9 నెంబర్ల - అసెస్మెంట్లు యొక్క డిమాండ్ రూ.3,78,799/- రద్దు పరచవలసియున్నది. సదర్ డిమాండ్ రద్దు పరచుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి ఆమోదం కొరకు ఉంచటమైనది.
(వివరముల పట్టికలు జత పరచడమైనది)
(Rc.EE-III-111913/2022)

10/309- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయి సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.10.02.2026 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయి సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.10.2025 నుండి 31-12-2025 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 135 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.10.2025 నుండి 31-12-2025 వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 135 పనులు రూ.604.71 లక్షలు వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయి సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి.E4- 112279/2025)

11/310- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మామిడికాయలు, మామిడి పండ్ల క్రయ, విక్రయములు చేయువారి వద్ద నుండి మ్యాంగో అడ్మినిస్ట్రేటివ్ సెస్ ను వసూలు చేసుకొనుటకుగాను ది.06-01-2026న గల టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.07-01-2026న ఆంధ్ర జ్యోతి దినపత్రిక సిటీ ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.22-01-2026న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు | EMD Rs. | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | G.Govinda Raju, VJA. | 3,15,000/- Karnataka Bank, 259436, 20-01-26 & 2,00,000/- Indian Bank, 307496, 21-01-26 | 20,09,999/- | **22,51,999/-** | 21,60,000/- | సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరుదారుడు |
| 2 | T.Vijaya Babu, VJA. | 5,02,600/- IOB, 209039, 22-01-26 | | **22,22,222/-** | 21,65,000/- | -- |
| 3 | T.Ashok Kumar, VJA | 5,02,500/-, KVB, 238588, 21-01-26 | | **21,11,111/-** | 20,45,000/- | |

శ్రీ జి.గోవిందరాజు, S/o జి.బాబురావు గారు దాఖలు చేయబడిన సీల్డ్ టెండరు నందు రూ.22,51,999/-ల హెచ్చు మొత్తమునకు కోట్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.2,42,000/-లు అదనముగా ఉన్నది. శ్రీ జి.గోవిందరాజు, S/o జి.బాబురావు వారు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున, మామిడికాయలు, మామిడి పండ్ల క్రయ, విక్రయములు చేయువారి వద్ద నుండి మ్యాంగో అడ్మినిస్ట్రేటివ్ సెస్ ను వసూలు చేసుకొనుటకు, సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన రూ22,51,999/-లలో చెల్లించిన EMD రూ.5,15,000/-లను మినహాయించి మిగిలిన లీజు మొత్తము అనగా రూ.17,36,999/-లు చెల్లించిన తదుపరి, ఉత్తర్వులు ఇచ్చిన తేది నుండి 31-07-2026 వరకు శ్రీ జి.గోవిందరాజు, S/o. జి.బాబురావు వారికి లీజుకు యిచ్చుటకుగాను అనుమతి విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-100217/2015 – E.No.27332)

12/311- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కబేళా (Slaughter House)ను సంవత్సర కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.07-01-2026న దినపత్రిక నందు ప్రచురించగా, సదరు టెండరు నోటీసు ప్రకారము ది.22-01-2026న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | EMD Rs. |
|---|---|---|---|---|---|
| 1 | షేక్ బాజీ, ది విజయవాడ మటన్ మర్చంట్ అసోసియేషన్, విజయవాడ | 26,81,084/- | **27,50,786/-** | **33,00,000/-** | 6,70,300/- |
| 2 | ఆర్.సురేష్, విజయవాడ. | | 29,22,222/- | 32,80,000/- | 6,70,330/- |
| 3 | సయ్యద్ సలీమ్, విజయవాడ. | | 26,90,000/- | 32,50,000/- | 6,70,300/- |

శ్రీ షేక్ బాజీ, ది విజయవాడ మటన్ మర్చంట్ అసోసియేషన్, విజయవాడ వారిచే దాఖలు చేయబడిన సీల్డ్ టెండరు నందు రూ.33,00,000/-ల హెచ్చు మొత్తమును కోట్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.6,18,916/-లు అదనముగా వున్నది. శ్రీ షేక్ బాజీ, ది విజయవాడ మటన్ మర్చంట్ అసోసియేషన్, విజయవాడ వారు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున, రూ.33,00,000/-లలో చెల్లించిన EMD రూ.6,70,300/-లను మినహాయించి మిగిలిన లీజు మొత్తము అనగా రూ.26,29,700/-లు చెల్లించిన తదుపరి, ఉత్తర్వులు ఇచ్చిన తేది నుండి ఒక సంవత్సర కాలమునకు శ్రీ షేక్ బాజీ ది విజయవాడ మటన్ మర్చంట్ అసోసియేషన్, విజయవాడ వారికి కబేళా (Slaughter House)ను లీజుకు యిచ్చుటకుగాను అనుమతి విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-111007/2014 – E.No.10253(

13/312- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని వెహికల్ డిపో నందు అవుట్ సోర్సింగ్ డ్రైవర్, APCOS ID: 105821315 ను కలిగి పనిచేయుచున్న శ్రీ షేక్ రహంతుల్లా ది.15-11-2025న అనారోగ్యము కారణముగా మరణించినారు.

శ్రీమతి షేక్ సలీమాబి, W/o. షేక్ రహంతుల్లా గారు తన భర్త విజయావాడ నగరపాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ డ్రైవెర్ గా పనిచేయుచూ అనారోగ్య కారణముగా మరణించిన కారణముగా మానవతా ధృక్పదంతో క్రింద ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE (HR.I-Plg. & Policy Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణించిన, రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) ను చనిపోయిన షేక్ రహంతుల్లా, APCOS డ్రైవర్ గారి భార్య శ్రీమతి షేక్ సలీమాబి కు విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను గౌరవ స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.V2-101605/2026 - E-115960)

14/313- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2025-J2, Dt.31.12.2025 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘం వారి అనుమతి తిసుకోవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt:17.11.2025 నందు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొంది చేపట్టిన అత్యవసర పనులకు స్థాయీ సంఘం వారి Ratification ఆమోదం తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ ప్రాజెక్ట్ డివిజన్-II ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.04.2020 నుంచి 30.09.2025 వరకు రూ.2.00 లక్షలు దాటి రూ.5.00 లక్షల వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన 40 అత్యవసర పనుల వివరములను తయారు చేసి పరిశీలన కొరకు అనెగ్జర్ గా జత పరచడ మైనది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ప్రాజెక్ట్ డివిజన్-II నందు రూ.2.00 లక్షలు దాటి రూ.5.00 లక్షల వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన 40 అత్యవసర పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి Ratification ఆమోదము కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.
(Rc.E9 - 103754/2025)

15/314- విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం వారు SCR No./2025-26/213, Dt.23-10-2025 నందు, కార్పొరేటర్లు, డిప్యూటీ మేయరు, కో-ఆప్షన్ మెంబర్లతో కూడిన సభ్యులు గల బృందము తేది: 06-11-2025 నుండి 22-11-2025 (15 రోజులు) ముంబై, పూణే, వడోదర, అహ్మదాబాద్, ఉదయ్ పూర్, జైపూర్ ల మునిసిపల్ కార్పొరేషన్ల యందు అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించుటకు విజ్ఞాన యాత్రకు వెళ్ళుటకు ప్రతిపాదనలు ఆమోదించడ మైనది. ఈ విజ్ఞాన యాత్రకు, కార్పొరేటర్లు, డిప్యూటీ మేయరు, కో-ఆప్షన్ మెంబర్లు మరియు లైజనింగ్ కొరకు నగర పాలక సంస్థ సిబ్బంది తో కలిపి 43 మంది సభ్యులు వెళ్ళుటకు ప్రతిపాదించడమైనది. సదరు విజ్ఞాన యాత్రకు కావలసిన ఏర్పాట్లు చేయవలసినదిగాను ఫ్లోర్ లీడరు గారు కోరియున్నారు.

స్థాయీ సంఘం వారి తీర్మానం నకు అనుగుణముగా నగర పాలక సంస్థ సెక్రటరీ గారు చీఫ్ ఇంజనీర్ గారికి పంపిన U.O Note నెం.Rc.M3-118241/2025, తేది.24-10-2025 మేరకు శ్రీ T. చంద్ర శేఖర రావు, DEE మరియు శ్రీ Y. నాగేశ్వర రావు, AE గార్లను లైజన్ ఆఫీసర్లు గా నియమించుచూ, 43 మంది సభ్యులతో కూడిన విజ్ఞాన యాత్రకు ఏర్పాట్లు చేయుటకు టూర్స్ అండ్ ట్రావెల్స్ లో అనుభవము కలిగిన ఈ క్రింది ఏజెన్సీల నుండి కొటేషన్లను స్వీకరించడ మైనది.

| | | | |
|---|---|---|---|
| 1 | Rate quoted by Mitra Tours & Travels, Vijayawada. | Rs.1,18,000/- per Person | for Flight charges, internal transportation, food & accommodation |
| 2 | Rate quoted by Dodla Hemanth Kumar Tours & Travels, Vijayawada. | Rs.1,15,998/- per Person | " |
| 3 | Mohana Krishna Travel Service | Rs.1,23,000/- per Person | " |

పైన తెలిపిన పట్టిక నందలి కొటేషన్లను బేరీజు వేసి టూర్స్ అండ్ ట్రావెల్స్ లో అనుభవము కలిగి అందరికంటే తక్కువగా కొటేషన్ ఇచ్చిన M/S. దొడ్ల హేమంత్ కుమార్ టూర్స్ అండ్ ట్రావెల్స్, విజయవాడ వారు ఈ విజ్ఞాన యాత్రకు కావలసిన ఏర్పాట్లు చేయుటకుగాను 43 మంది సభ్యులకు మొత్తము రూ.49.88 లక్షలు అగునని అంచనా వేసి కమీషనర్ గారి ఆమోదం పొందడ మైనది.

కమీషనర్ గారి ఆమోదం ప్రకారం, M/s. దొడ్ల హేమంత్ కుమార్ టూర్స్ అండ్ ట్రావెల్స్, విజయవాడ వారికి, ఆఫీస్ లెటర్ నెం.Rc.E9 – 50000/2009, తేది.30-10-2025 ద్వారా వారి కొటేషన్ కు ఆమోదం తెలుపుచూ విజ్ఞాన యాత్రకు అవసరమగు ఏర్పాట్లు చేసుకొన వలసినదిగా లెటర్ ఆఫ్ యాక్సెప్టన్స్ (LoA) ఇవ్వడమైనది. తదుపరి, శ్రీ Y. నాగేశ్వర రావు, A.E పేరున మంజూరు కాబడిన అడ్వాన్సు మొత్తం రూ.25.00 లక్షల నుండి విమాన టికెట్ల బుకింగ్, బస్సు బుకింగ్ మరియు హొటల్స్ బుకింగ్ కొరకు M/s. దొడ్ల హేమంత్ కుమార్ టూర్స్ అండ్ ట్రావెల్స్, విజయవాడ వారికి రూ.20.00 లక్షల రూపాయలు ఈ క్రింది విధంగా వారి అక్కౌంట్ కు జమ చెయడ మైనది.

Rs.5,00,000/- తేది.31-10-2025
Rs.5,00,000/- తేది. 01-11-2025
Rs. 50,000/- తేది. 01-11-2025
Rs.5,00,000/- తేది. 01-11-2025
Rs.4,50,000/- తేది. 03-11-2025

సదరు విషయం ను M/s. దొడ్ల హేమంత్ కుమార్ టూర్స్ అండ్ ట్రావెల్స్, విజయవాడ వారికి ఆఫీస్ లెటర్ నెం.Rc.E9 – 50000/2009, తేది.30-10-2025 ద్వారా తెలియ జేయడమైనది. తదుపరి, ది.04-11-2025 తేదీన కమీషనర్ గారి ఉత్తర్వుల ప్రకారం, మొంథ తుఫాన్ కారణంగా ప్రతిపాదిత విజ్ఞాన యాత్రను రద్దు పరచడ మైనది. ఈ ఉత్తర్వుల ప్రకారం, M/s. దొడ్ల హేమంత్ కుమార్ టూర్స్ అండ్ ట్రావెల్స్, విజయవాడ వారికి ఆఫీస్ లెటర్ నెం.Rc.E9 – 50000/2009, తేది.04-11-2025 విజ్ఞాన యాత్ర రద్దు విషయం తెలియ జేయుచూ, ఇప్పటికే బుక్ చేసిన విమాన టికెట్లు, బస్సు టికెట్లు మరియు హొటల్స్ బుకింగ్స్ వెంటనే రద్దు పరచి రిఫండ్ అమౌంట్ ను శ్రీ Y. నాగేశ్వర రావు, A.E గారి అక్కౌంట్ కు జమ చేయవలసినదిగా కోరడ మైనది.

శ్రీ Y. నాగేశ్వర రావు, A.E గారి అక్కౌంట్ కు జమ చేయబడిన రూ.25.00 లక్షలకు సంబంధించిన వివరములు ఈ క్రింది విధంగా నున్నవి.

| | | |
|---|---|---|
| 1 | డ్రా చేసిన అడ్వాన్స్ మొత్తం | 25,00,000 |
| 2 | విమానాలు మరియు హొటళ్ల బుకింగ్ కొరకు ట్రావెల్ ఏజెన్సీకి చెల్లించబడిన మొత్తం | 20,00,000 |
| 3 | టూర్ ప్రోగ్రామ్ రద్దు కాబడిన తర్వాత ట్రావెల్ ఏజెన్సీ ద్వారా తిరిగి పొందిన మొత్తం | 15,10,000 |
| 4 | ట్రావెల్ ఏజెన్సీ సమాచారం ప్రకారం తిరిగి రాని మొత్తం (non refundable amount) (2-3) | 4,90,000 |
| **5** | **వాపసు ద్వారా పొందిన మొత్తం నుండి VMC ఖాతాకు సర్దుబాటు చేయబడిన మొత్తం** | **20,10,000** |
| **6** | **తీసుకున్న అడ్వాన్స్ మొత్తం నందలి లోటు** | **4,90,000** |

కావున, నగర పాలక సంస్థ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయరు, కో-ఆప్షన్ మెంబర్ల పశ్చిమ భారత విజ్ఞాన యాత్రకు సంబంధించి జరిగిన పరిణామములు స్థిరీకరించుట కొరకు మరియు విమాన టికెట్ల బుకింగ్, బస్సు బుకింగ్ మరియు హొటల్స్ బుకింగ్ కొరకు M/s. దొడ్ల హేమంత్

కుమార్ టూర్స్ అండ్ ట్రావెల్స్, విజయవాడ వారి ద్వారా అడ్వాన్సు గా ఖర్చు చేసిన సుమారు రూ.20.00 లక్షల మొత్తం ఆమోదం కొరకు మరియు శ్రీ Y. నాగేశ్వర రావు, A.E పేరున మంజూరు కాబడిన అడ్వాన్సు మొత్తం రూ.25.00 లక్షలలో విమాన టికెట్లు మరియు హొటల్స్ అడ్వాన్సు బుకింగ్ రద్దు చేయుట వలన రూ.4.90 లక్షలు క్యాన్సిలేషన్ అమౌంట్ గా కార్పొరేషన్ ఖజానాకు జరిగిన నష్టం ఆమోదం కొరకు స్థాయి సంఘం వారి ముందు ఉంచడ మైనది.

కావున, మొంథ తుఫాన్ కారణంగా రద్దు కాబడిన నగర పాలక సంస్థ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయరు, కో-ఆప్షన్ మెంబర్ల పశ్చిమ భారత విజ్ఞాన యాత్రకు సంబంధించిన విమాన టికెట్లు మరియు హొటల్స్ అడ్వాన్సు బుకింగ్ రద్దు చేయుట వలన వాటిల్లిన నష్టం రూ.4.90 లక్షలు సర్దుబాటుగా, శ్రీ Y. నాగేశ్వర రావు, A.E పేరున మంజూరు కాబడిన అడ్వాన్సు మొత్తం రూ.25.00 లక్షలలో మిగిలిన మొత్తం రూ.20.10 లక్షలు నగర పాలక సంస్థ అక్కౌంట్ కు జమ చేసిన విషయం మరియు జరిగిన అన్ని పరిణామములు స్థిరీకరించుటకు మరియు ఆమోదం కొరకు తయారు చేసిన ప్రియాంబుల్ స్థాయి సంఘం వారి ముందు ఉంచడ మైనది.
(Rc.E9 – 50000/2009)

16/315- విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యానవన శాఖ విభాగం లో కాంట్రాక్ట్ పద్ధతిపై ఇద్దరిని HO లుగా APUGBC నుండి ఎంపానెల్ మెంట్ ద్వారా కౌన్సిల్ తీర్మానం చేసి తీసుకొనుట జరిగినది. తదాదిగా ప్రతి సంవత్సరము కౌన్సిల్ తీర్మానం ద్వారా వారి కాంట్రాక్ట్ ను రెన్యువల్ చేయటం జరుగుతుంది. APUGBC లో 2017 వ సంవత్సరం ఉద్యోగంలో జాయిన్ అయిన వారికి జీతము రూ.27,000/-లు గా నిర్ణయించారు. ప్రస్తుతము దానిని **రూ.65,000/-** కు పెంచి యున్నారు. కానీ VMC నందు మనము కూడా ఇద్దరు HO లను APUGBC నుండి తీసుకున్నాము. హార్టికల్చర్ ఆఫీసర్ లకు ఇప్పటికి రూ. 34,155/- నెలకు జీతము క్రింద చెల్లిస్తున్నాము.

విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యానవన శాఖలో పార్కు సూపర్ వైజర్ పోస్టులు 7 వున్నాయి Food & Agriculture Department వారి G.O.No: 398 date 21/07/1986 అనుసరించి వారిని గార్డినర్ల పోస్టు నుండి ప్రమోషన్ ద్వార మరియు డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా B.Sc. (బోటనీ) B.Sc. (హార్టికల్చర్) B.Sc. (అగ్రికల్చర్) B.Sc. (ఫారెస్ట్రీ) నుండి గాని గ్రాడ్యుయేట్స్ ని తీసుకోవటం ద్వారా బర్తీ చేయవలసి వుంది. కానీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ లేకపోవటం వలన మరియు అప్పుడు ఉన్న డివిజన్లు పెంచుట వలన గ్రీనరీ ఏరియా పదింతలు పెరిగి, పోస్టులు పెంచాల్సిన ఆవశ్యకత వున్నా పెంచకపోవడం వలన పార్కు సూపర్ వైజర్లు అవసరం ఉన్నా కూడా తీసుకునే అవకాశం లేక, విడిగా హార్టికల్చర్ ఆఫీసర్స్ ని కాంట్రాక్ట్ పద్ధతిపై కౌన్సిల్ రిసొల్యూషన్ ద్వారా తీసుకోవటం జరిగింది. అప్పటి నుండి హార్టికల్చర్ ఆఫీసర్స్ వారికి కేటాయించిన సర్కిల్ లో పార్కుల అభివృద్ధి మరియు నిర్వహణ భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. అంతేకాక VMC యొక్క ఇతర డిపార్ట్మెంట్స్ లోను ఇతర రాష్ట్ర ప్రభుత్వ శాఖలతోను సమన్వయ పరచుకొని విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు.

1) అమరావతి మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ వారు రూ.34,155/-లు చెల్లించుచున్నారు.
2) G.O.Ms.No.46, Dt.30.04.2015 ఆఫ్ ది ప్రిన్సిపాల్ సెక్రటరీ టు గవర్న మెంట్, ఫైనాన్సు (HRM.V-PC) డిపార్టుమెంటు మరియు సర్కులర్ మెమో నెం.1960939/5/PC-TA/2023 dt.13.03.2023, ప్రిన్సిపాల్ సెక్రటరీ టు గవర్నమెంట్ వారి ఆదేశముల ప్రకారము రూ.54,060/- లు ఎలవేన్సులు (HRA 16%), (D.A 37.31%) కలిపి రూ.80,911/-లు చెల్లించుచున్నారు.
3) చైర్ పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఫైల్ నెం.106/HR/ADCL/2024/21, Dt.24.10.2024 ప్రకారము **రూ.80,000/-**లు చెల్లించుచున్నారు.
4) మేనేజింగ్ డైరెక్టర్ APUGBC వారి ప్రకారము **రూ.65,000/-**లు చెల్లించు చున్నారు.

వారి సర్వీస్ ని గుర్తిస్తూ మరియు ఇటువంటి విధులనే నిర్వహిస్తున్న ఈ పై తెలిపిన సంస్థలలో ఉన్న హార్టికల్చర్ ఆఫీసర్స్ కు ఇచ్చే విధానాన్ని వివరిస్తూ వారి జీతం నెలకు **రూ.60,000/-** లు ఇప్పించవలసినదిగా కొరియున్నారు.

పైవి అన్నీ పరిశీలించిన పిమ్మట, సంబంధిత G.O. మరియు reference letter లను అనుసరించి వారికి కన్సాలిడేటెడ్ పే **రూ.60,000/-** లు ఇచ్చుటకు తెలుపుచూ స్థాయీ సంఘం వారికి వ్రాయబడిన ప్రియాంబులు అధికారుల ఆమోదము కొరకు వుంచటమైనది.
(Rc.H1-116163/16)

17/316- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వర్క్ డివిజన్-1 నందు ప్రభుత్వం వారు వివిధ సందర్భములలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రములలో భాగముగా అనగా రోడ్లు వెడల్పు చేయుట, పై వంతెనలు నిర్మించుట, అవుట్ ఫాల్ డ్రెయిన్లు వెడల్పు చేయుట, వరద నీటి పారుదల కాల్వల వ్యవస్థలను ఏర్పాటు చేయుట మరియు స్నాన ఘట్లు నిర్మించుట మొదలగు సందర్భములో కొన్ని నివాసాలు తొలగించుట జరిగినది మరియు తొలగించిన నివాసాల ఆస్తి పన్ను తీసివేయుటకు గౌరవ స్థాయి సంఘం తీర్మానముల సంఖ్య : SC/2021-2022/99, SC/2021-2022/109 ది. 04.11.2021 మరియు SC/2024-2025/186, ది.10.03.2025 న ద్వారా అనుమతి పొందియున్నారని అసిస్టెంట్ కమీషనర్ -1 (రెవిన్యూ) వారు తెలిపినారు.

గౌరవ స్థాయి సంఘం తీర్మానముల ప్రకారము ఆస్తి పన్ను రద్దు పరుచు ప్రక్రియలో నీటి పన్ను మరియు డ్రైనేజి పన్ను బకాయిలు ఉన్నందున సదరు ఆస్తి పన్ను రద్దుపరుచుట ఆన్లైన్లో కుదురుటలేదని అసిస్టెంట్ కమీషనర్ -1 (రెవిన్యూ) వారు U.O Note నెం. Rc.A1-135638/2014, Date 11.02.2026 ద్వారా నీటి పన్ను బకాయిలు రద్దు చేయుటకు తగు చర్యలు తిసుకోనవలసినదిగా కోరియున్నారు.

అసిస్టెంట్ కమీషనర్ -1 (రెవిన్యూ) వారు తెలిపిన విధముగా నివాసములు తొలగించిన పిదప వచ్చు నీటి పన్ను బకాయిలు వివరములు ఈ క్రింది పట్టిక లో పొందుపరచడమైనది.

| S.No | Removed Connection | Demand | Double Connections | Demand | Vacant Land HSC Tax | Demand |
|---|---|---|---|---|---|---|
| 1 | 127 | 2702007 | 25 | 694500 | 5 | 49512 |

పై పట్టికలో తెలిపినటువంటి వసూళ్ళకు వీలుపడని నీటి పన్ను బకాయిలు మొత్తము రూ.34,46,019/- రద్దు పరుచుటకుగాను అస్సెస్మెంట్లు పూర్తీ వివరములతో కూడిన జాబితాను అంతే కాకుండా కుళాయి లేకున్నా నీటి పన్ను రద్దుపరచమని వచ్చిన అసెస్మెంట్ల వివరములు ఈ అంశముతో బాటు జతపరచడమైనది. సదరు జాబితాలో చూపబడిన అసెస్మెంట్ల ఎదురుగా చూపబడిన బకాయిలను తొలగించుటకు తయారు చేసిన ప్రియాంబుల్ గౌరవ స్థాయి సంఘం వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.E6-102890/2026)

18/317- లేటు శ్రీ సరిపల్లి రవి చందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా సర్కిల్-1 పరిధి లోని AE-I (Electrical) డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ లో ఎలక్ట్రీషియన్ గా పని చేయుచు ది.28-08-2025 తేదీన గుండె పోటు కారణంగా తన నివాసము నందు మరణించి ఉన్నారు.

సదరు శ్రీ సరిపల్లి రవి చందు (లేట్), తల్లి గారు సరిపల్లి భాగ్యవతి గారికి తన కుమారునికి చెందిన ఎక్స్ గ్రేషియా ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

G.O.Ms.No.25 (ఫైనాన్స్ డిపార్టుమెంటు) తేది.18-02-2019 ప్రకారము అవుట్ ఉద్యోగిగా పని చేయుచూ మరణించిన వారికి రూ.2.00 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించవలసినదిగా యున్నది.

కావున, సరిపల్లి భాగ్యవతి గారికి రూ.2.00 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించుటకు ఆమోదము కొరకు గౌరవ స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.
(Rc.E6-100701/2026)

19/318- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2,Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు గౌరవ స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.09.10.2025 మరియు U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.10.02.2026 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు గౌరవ స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్ -1 ఇంజనీరింగ్ విభాగము నందు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన అత్యవసరపనులను వర్క్సు డివిజన్-1 ఇంజనీరింగ్ విభాగము చేపట్టుట జరిగినది. మొత్తము 271 పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్ డివిజన్-1 ఇంజనీరింగ్ విభాగము నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 271 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి గౌరవ స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి.E6-102963/2025)

20/319- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-III రెవిన్యూ విభాగము పరిధిలో 85 వ సచివాలయము నందు అసెస్మెంట్ నెంబర్లు 1073111067 మరియు 1073111068 శ్రీ M/s ఉషోదయ పబ్లికేషన్ పేరుతో నమోదు కాబడి అర్ధ సంవత్సరపు ఇంటి పన్ను రూ.1,79,688/- మరియు రూ.55,487/- లు చెల్లించిచున్నారు. శ్రీ వల్లూరి వెంకట రామకృష్ణ గారు పై తెలిపిన రెండు అస్సెస్స్మెంట్లుకు సంబంధించిన ఆస్తి వారిది అని వారు ఉషోదయ పబ్లికేషన్ వారికి లీజుకు యిచ్చిన లీజు కాలము పూర్తి అయినందున వారు ఆ స్థలమును ఖాళీ చేసి యున్నారని తెలియజేయుచూ సదరు ఆస్థి పన్ను రికార్డుల నందు వారి పేరుతో సవరించవలసినదిగా కోరియున్నారు.

అందుపై అసెస్మెంట్ నెంబర్లు 1073111067 మరియు 1073111068 లకు సంబంధించిన ఆస్తినకు లీజు దారులైన శ్రీ M/s. ఉషోదయ పబ్లికేషన్ మరియు స్థల యజమానులకు తలెత్తిన వివాదములు గౌరవ లోకదాలత్, విజయవాడ నందు సదరు స్థలము నందు శ్రీ M/s ఉషోదయ పబ్లికేషన్ వారు వారికి సంబంధించిన బిల్డింగ్ నిర్మాణములు తొలగించి స్వచ్ఛందముగా ఖాళీ చేయుదురని కేసు నెం.60/2018, ది.24-1-2018 ద్వారా పరిష్కరించుటకు జరిగినది. స్థల యజమానులైన శ్రీ వల్లూరి వెంకట రామ కృష్ణ గారు, కోరిన ఇంటి పన్ను పై పేరు సవరించుటకు చేసిన దరఖాస్తును మరియు అందుతో జతపరచిన ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్లును న్యాయ సలహా కోసం మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ విజయవాడ వారికి పంపగా వారు అసెస్మెంట్ నెంబర్లు 1073111067 మరియు 1073111068 లకు సంబంధించిన ఆస్తికి లీజు దారులైన శ్రీ M/S ఉషోదయ పబ్లికేషన్ పేరు పై ఉన్న ఇంటి పన్ను రద్దు పరచుటకు మరియు సదరు ఆస్థికి నిజమైన హక్కు దారులైన శ్రీ వల్లూరి వెంకట రామ కృష్ణ S/o. వెంకటేశ్వరరావు పేరుతో స్వచ్ఛందంగా ఇంటి పన్ను రికార్డుల నందు సవరించవచ్చని లీగల్ ఒపీనియన్ యిచ్చిఉన్నారు. MSC గారి లీగల్ ఒపీనియన్ కాపీ యిందుతో జతచేయడమైనది.

సదరు ఆస్తి నందు MSC వారి లీగల్ ఒపీనియన్ ప్రకారము ప్రస్తుతము పాత కట్టడములు కూల్చి వేయుట వలన ప్రస్తుతము ఖాళీ స్థలంగా ఉన్నది. కావున ది.01-04-2024 నుండి సదరు ఆస్తికి ఒక ఎకరం 47 సెంట్లకు ఖాళీ స్థలం పన్నును స్థల యజమాని అయిన శ్రీ వల్లూరి వెంకట రామకృష్ణ S/o. వెంకటేశ్వరరావు పేరుతో ది.01-04-2024 నుండి ఖాళీ స్థలం పన్ను విధించుచున్నందున యింటి అసెస్మెంట్ నెంబర్లు 1073111067 మరియు 1073111068 ల పై ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు ఉన్న ఇంటి పన్ను బకాయిలు రూ.3,88,128/- మరియు రూ.1,19,854/- సదరు యింటి పన్ను బకాయిలను రద్దు పరచవలసివున్నది.

కావున శ్రీ M/s. ఉషోదయ పబ్లికేషన్ పేరుతో కలిగిన అసెస్మెంట్ నెంబర్లు 1073111067 మరియు 1073111068 వాటిపై ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు కలిగిన బకాయిలు రూ.3,88,128/- మరియు రూ.1,19,854/-లు రద్దు చేయుటకు మరియు ది.01-04-2024 నుండి సదరు ఆస్తికి ఖాళీ స్థలపు పన్ను శ్రీ వల్లూరి వెంకట రామకృష్ణ S/o. వెంకటేశ్వరరావు పేరుతో విధించుటకు గాను స్థాయి సంఘం వారి అనుమతి కొరకు వ్రాసిన చర్చనీయాంశము చదవడమైనది.
(Rc.A11-102619/2023)

21/320- విజయవాడ ఆటోనగర్ నందు మురుగునీటి శుద్ధి ప్లాంట్లను (STPs) అప్‌గ్రేడ్ చేయుటకు సంబంధించిన పనులు మరియు నూతనముగా 10MLD మురుగునీటి శుద్ధి ప్లాంటు పనులను అమృత్ పథకం క్రింద చేపట్టుట జరిగినది. ప్రస్తుతం, నూతనముగా నిర్మిస్తున్న 10MLD మురుగునీటి శుద్ధి ప్లాంటుతో కలిపి ఆటో నగర్ నందు మూడు మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (STPs) ఒకే ప్రాంగణం లో కలవు. ఈ ప్రాంగణం నందు తూర్పు మరియు ఉత్తరం వైపు ప్రహరీ గోడ లేనందున, ఈ ప్లాంట్లకు రక్షణ కరవు గా వున్నది.

కావున ఈ మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, అందలి ఎలెక్ట్రికల్ & మెకానికల్ పరికరములు మరియు సోలార్ ప్లాంట్ యొక్క సంరక్షణ కొరకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు 144 మీటర్ల ప్రహరీ గోడ నిర్మాణమునకు అంచనాలు తయారు చేయుట జరిగినది. సదరు అంచనాలను SoR 2025-2026 రేట్లను అనుసరించి తయారుచేయగా, దాని విలువ రూ. 36.50 లక్షలు గా వచ్చినది. కావున ఈ వ్యయమును విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్ట వలసి వున్నది.

పైన తెలుప బడిన అంశముల దృష్ట్యా, ఆటో నగర్ నందలి మురుగునీటి శుద్ధి ప్లాంట్ల సంరక్షణ కొరకు, **ప్రహరీ గోడ నిర్మాణము (Construction of Compound wall on East and North side of Auto Nagar STPs site)** చేపట్టుటకు తయారుచేసిన అంచనా వ్యయము **రూ.37.00లక్షలు** విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు అవసరమగు పరిపాలన అమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.E9 – 103001/2026)

22/321- విజయవాడ నగరపాలక సంస్థ, క్రీడా విభాగం డైరెక్టర్ తెలిపిన సమాచారము మేరకు, నగరములో వివిధ స్టేడియాలు మరియు స్విమ్మింగ్ పూల్స్ నిర్వహించుచున్నారు. VMC పరిమితుల్లో స్టేడియాలు మరియు స్విమ్మింగ్ పూల్స్ సురక్షితమైన వాతావరణం మరియు రక్షణను నిర్వహించడానికి భద్రతా సిబ్బందిని (సెక్యూరిటీ గార్డులు) కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయడానికి నియమించుకోవాలని కోరింది. ప్రస్తుత ఒప్పందం 30-11-2025 నాటికి ముగిసినందున, EE-IV, వాహన డిపో ద్వారా కొత్త టెండర్లు పిలవవలసిందిగా కోరియున్నారు.

సదరు సెక్యూరిటీ గార్డులు నిరంతరము స్టేడియాలు మరియు స్విమ్మింగ్ పూల్స్ ప్రాంగణానికి భద్రతా సేవలను అందించడం కొరకు 14 మంది సిబ్బందిని 365 రోజుల కాలము వరకు వారి యొక్క సేవలను వినియోగించు కొనుటకు గాను వేతనములను చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | విషయము | పరిమాణం | నిర్ణయించబడిన వేతనం ఒక షిఫ్ట్/రోజు. రూ. / ఒకరికి | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | VMC పరిమితుల్లో స్టేడియాలు మరియు స్విమ్మింగ్ పూల్స్ సురక్షితమైన వాతావరణం మరియు రక్షణను నిర్వహించడానికి సెక్యూరిటీ గార్డులుగా కాంట్రాక్ట్ పద్ధతిలో భద్రతా నిర్వహణ కొరకు సెక్యూరిటీ గార్డ్లు డిపార్ట్‌మెంట్ అధికారుల సూచనల మేరకు<br><br>(14 మంది X 365 రోజులుx రోజుకు / ఒక షిఫ్ట్ కు రూ. 615/- ఒకరికి ) | 5110 | 615.00 | 31,42,650.00 |
| | | | | 31,42,650.00 |
| | | | అదనము ESI @ 3.25% | 1,02,136.00 |
| | | | అదనము EPF @ 13.00% | 4,08,545.00 |
| | | | | 36,53,331.00 |
| | | | **మొత్తము** | **36,54,000.00** |

కావున పైన పేర్కొనబడిన VMC పరిమితుల్లో స్టేడియాలు మరియు స్విమ్మింగ్ పూల్స్ సురక్షితమైన వాతావరణం మరియు రక్షణ నిర్వహణ కొరకు 14 మంది సెక్యూరిటీ గార్డ్లు 365 రోజులు పాటు వీరి సేవలు వినియోగించుటకు, వేతనము చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొనిన అంచనా వ్యయం **రూ.36,54,000/-** మంజూరు చేయుటకు మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు గాను ఆమోదము కోరడమైనది.
(ఆర్.సి. వి1-102297/2026)

23/322- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పచ్చదనం సంరక్షణ కోసం టెండర్ విధానంలో అద్దె ప్రాతిపదికన నీటి ట్యాంకర్లను నియమించడానికి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వారి యు.ఓ. నోట్ ద్వారా అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో, విజయవాడ నగరంలోని సర్కిల్–I, II మరియు III ప్రాంతాల్లోని సెంట్రల్ మీడియన్లు, గ్రీన్ బెల్టులు మొదలైన వాటిలో పచ్చదనం నిర్వహణ కోసం మొత్తం **11 పంప్ సెట్‌తో కూడిన స్ప్రే నీటి ట్యాంకర్లు** ఏర్పాటు చేయాలని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అభ్యర్థించారు.

పచ్చదనం మెరుగ్గా నిర్వహించుటకు 90 రోజులపాటు అద్దె ప్రాతిపదికన 11 పంప్ సెట్‌తో కూడిన స్ప్రే నీటి ట్యాంకర్లు నియమించుట అత్యావసరమని తెలియజేయడమైనది. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వారి అవసరాల మేరకు, సర్కిల్–I, II & III పరిధిలో పచ్చదనం నిర్వహణ నిమిత్తం పంప్ సెట్‌తో కూడిన స్ప్రే నీటి ట్యాంకర్లు నియమించుటకు సంబంధించి "Engaging of Spray water tankers with pump set on hire basis for maintain of greenery in Circle-I,II & III for the period of 3 Months to Horticulture Section" అనే పనికి అంచనా (Estimate) సిద్ధం చేయబడినది. మునుపటి ఆమోదిత రేట్ల ప్రకారం ఈ పనికి అయ్యే మొత్తం వ్యయం రూ. 45,23,000/- (నలభై ఐదు లక్షల ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) తయారుచేయబడిన అంచనా క్రింద పొందుపరచడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనా మొత్తము రూ. |
|---|---|---|
| 1 | సర్కిల్–I, II మరియు III పరిధిలో పచ్చదనం నిర్వహణ కోసం తోటల విభాగానికి 3 నెలల కాలవ్యవధికి అద్దె ప్రాతిపదికన పంప్ సెట్‌తో కూడిన స్ప్రే నీటి ట్యాంకర్లను నియమించడం. | |
| | 11 వాహనాలు X 90 రోజులు X 8 ట్రిప్స్ = 7,920 ట్రిప్స్ X రూ. 488/- ఒక ట్రిప్ కు = రూ. 38,64,960.00 | 38,64,960.00 |
| 2 | తోటమాలి– LAB-00067 (SoR 2025–26 ప్రకారం)<br>11 వాహనాలు X ఒక్కొక్క వాహనముకు 1 తోటమాలి చొప్పున = 11 మంది తోటమాలీలు X రూ. 665/- ఒక్కరికి = రూ. 6,58,350.00 | 6,58,350.00 |
| | **మొత్తము రూ.** | **45,23,310.00**<br>**(లేదా )**<br>**45.24 లక్షలు** |

కావున 90 రోజులు నిర్వహణ కాలపరిమితికి విజయవాడ పరిధిలో గల సర్కిల్–I, II & III ప్రాంతాల పచ్చదనం నిర్వహణ నిమిత్తం పంప్ సెట్‌తో కూడిన స్ప్రే నీటి ట్యాంకర్లు అద్దె ప్రాతిపదికన నియమించుటకు. టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా రూ.45.24 లక్షలు పరిపాలన ఆమోదము కొరకు, నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను మరియు టెండర్ పిలుచుటకు అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.V1- 102279/2026)

24/323- చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ వారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్–IV గారికి పంపిన యు.ఓ. నోట్‌లో, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌కు డోర్–టు–డోర్ చెత్త సేకరణ మరియు రవాణా కోసం 225 సిఎన్‌జి క్లాప్ ఆటోలు కేటాయించబడినట్లు తెలియజేశారు. సెప్టెంబర్ 2024లో జరిగిన బుడమేరు వరదల కారణంగా, పై పేర్కొన్న సిఎన్‌జి ఆటోలు నీట మునిగి నష్టపోయి, ఇప్పటికీ మరమ్మతుల దశలో ఉన్నాయి. ప్రస్తుతం మొత్తం 225 ఆటోలలో 85 ఆటోలు ఇంకా మరమ్మతులలోనే ఉన్నాయి. ఈ 85 ఆటోల స్థానంలో, పారిశుధ్య పనుల నిమిత్తం టెండర్ ప్రక్రియ ద్వారా 35 రోజులపాటు అద్దె ప్రాతిపదికన 40 ట్రాక్టర్లు నియమించబడినవి. ఈ ఒప్పంద కాలం ముగిసింది.

పారిశుధ్య పరిస్థితులు మెరుగ్గా నిర్వహించుటకు మరొక 35 రోజులపాటు అద్దె ప్రాతిపదికన 26 ట్రాక్టర్లను నియమించుట అత్యవసరమని తెలియజేయడమైనది. చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ (CMOH) వారి అవసరాల మేరకు, సర్కిల్–I, II & III పరిధిలో సేకరించిన చెత్త రవాణా నిమిత్తం ట్రాక్టర్లు మరియు ట్రక్‌లను నియమించుటకు సంబంధించి "Engagement of Tractors and Truck for Transportation of Garbage collected from Circle I, II & III Area" అనే పనికి అంచనా (Estimate) సిద్ధం చేయబడినది. మునుపటి ఆమోదిత రేట్ల ప్రకారం ఈ పనికి అయ్యే మొత్తం వ్యయం రూ. 34,12,500/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల పన్నెండు వేల ఐదు వందలు మాత్రమే) తయారుచేయబడిన అంచనా క్రింద పొందుపరచడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనా మొత్తము రూ. |
|---|---|---|
| 1 | VMC పరిధిలోని సర్కిల్–I, II & III ప్రాంతాల నుంచి సేకరించిన వ్యర్థాలను రవాణా చేయుటకు అద్దె ప్రాతిపదికన ట్రాక్టర్లు మరియు ట్రక్కులను నియమించుట. | |
| | **(26 వాహనాలు X 35 రోజులు / షిఫ్ట్లు = 910 రోజులు / షిఫ్ట్లు 910 రోజులు / షిఫ్ట్లు x రూ. 3,750/- ఒక రోజు/ షిఫ్ట్ కు = రూ. 34,12,500.00** | **34.13 లక్షలు** |

కావున 35 **రోజులు / షిఫ్ట్లు** నిర్వహణ కాలపరిమితికి విజయవాడ పరిధిలో గల సర్కిల్–I, II & III ప్రాంతాల నుంచి సేకరించిన వ్యర్థాలను రవాణా చేయుటకు అద్దె ప్రాతిపదికన ట్రాక్టర్లు మరియు ట్రక్కులను నియమించుట. టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా రూ.34.13 లక్షలు పరిపాలన ఆమోదము కొరకు, నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను మరియు టెండర్ పిలుచుటకు అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.V1-102280/2026)

25/324- స్వీపింగ్ మెషీన్ వాహనాలను ఉపయోగించి ప్రధాన రహదారులు, చుట్టుపక్కల రహదారులను మరియు ఫ్లై ఓవర్స్ శుభ్రపరుచుట జరుగుచున్నది. స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు 12 నెలల కాలానికి టెండర్లు పిలుచుట కొరకు, రూ.**42,63,000.00** పరిపాలన ఆమోదము, నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు ఇ- ప్రొక్యూర్ మెంట్ పద్ధతి పై టెండర్లను పిలుచుటకు గాను స్థాయి సంఘము వారు **ది.29/11/2025** న జరిగిన సమావేశములో చర్చించి, SCR. No/2025-2026/242 గా గల తీర్మానము ఆమోదించినారు. సదరు గౌరవ స్థాయీ సంఘము వారి తీర్మానమును అనుసరించి టెండర్లను పిలవడం జరిగినది.

మొదటిగా పిలిచిన టెండర్ లో బిడ్డర్స్ ఎవరును పాల్గొనని కారణంగా, రెండవ సారి టెండర్లను పిలవడం జరిగినది. రెండవ దఫా పిలవబడిన టెండరుకు ప్రతిస్పందనగా ఒకే ఒక్క బిడ్డర్ M/s. Ananya Enviro Engineers వారు మాత్రమే పాల్గొని నిర్ణయించబడిన అంచనా విలువ రూ. 42,62,400/- కన్నా 4.99% అదికముగా టెండర్ కోడ్ చేసినారు, సదరు అదనపు మొత్తము విలువ రూ.2,12,693.76లు మొత్తం కలిపి అంచనా విలువ రూ. 44,75,093.76లుగా వచ్చినది.

కావున SCR .No/2025-2026/242, Date: 29/11/2025 ప్రకారము తీసుకోబడిన పరిపాలన అనుమతి రూ.42,63,000.00లు కన్నా ఎక్కువ మొత్తము రూ. 2,12,094.00లు కలిపి రూ. 44,75,093.76నకు సవరించిన అంచనా సదరు స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు 12 నెలల కాలానికి నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ముందువుంచిన ఆఫీస్ తీర్మానమును చదువుటమైనది.
(Rc.V1-118850/2025, E-105907)

26/325- డా. జి.వి. మోహన్ ప్రసాద్, ఛైర్మన్ సర్వోదయ ట్రస్ట్ వారు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల రెవిన్యూ వార్డు నెం.21A నందు గల అసెస్మెంట్.నెం.1073085463 గల ఆస్తి KRISHNA DISTRICT FREEDOM FEIGHTERS ASSOCIATION పేరుతో వున్నదనియూ, సదరు సంస్థ సామాజిక ప్రయోజనకరమైన ధార్మిక కార్యకలాపాలను చేపట్టడానికి మాత్రమే ఏర్పాటు చేయబడినందున మరియు గౌరవ. కృష్ణా జిల్లా కలెక్టర్ వారు గతములో ది.16-08-2023 న జారీ చేసిన ఉత్తర్వులను సవరించుచూ ది.23-06-2024న సదరు సంస్థ యొక్క పేరు KRISHNA DISTRICT FREEDOM FEIGHTERS ASSOCIATION నుండి "సర్వోదయ ట్రస్ట్" గా మార్పు చేయుచూ ఉత్తర్వులను జారీ చేసియున్నారనియూ, కావున సదరు ఆస్తిని "సర్వోదయ ట్రస్ట్" గా పేరు మార్పు చేయుటకు మరియు సదరు పేరు మార్పునకు చెల్లించవలసిన మ్యుటేషన్ ఛార్జీలను మాఫీ చేయవలసినదిగా విజయవాడ నగర పాలక సంస్థ వారిని అభ్యర్ధించినారు.

అందుపై, సదరు అర్జీదారు విజయవాడ నగరపాలక సంస్థ వారికి తెలియజేసిన అంశములను నిశితముగా పరిశీలించగా, సదరు సర్వోదయ ట్రస్ట్ వారికి కృష్ణా జిల్లా కలెక్టర్ వారు విజయవాడ బందర్ లాకుల ఏరియా నందు ఉన్న 2000 చదరపు గజముల భూమిని కేటాయిస్తూ ది.08-01-1981న ఉత్తర్వులు జారీ చేసియున్నారు మరియు సదరు ఆస్తికి KRISHNA DISTRICT FREEDOM FEIGHTERS ASSOCIATION పేరుతో అస్సెస్స్ మెంట్ నెం.**1073085463** ఆస్తి పన్ను విధించుట జరిగినది. తదుపరి ది.23-06-2024న గౌరవ. యన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ వారు KRISHNA DISTRICT FREEDOM FEIGHTERS ASSOCIATION ను "సర్వోదయ ట్రస్ట్" గా పేరు మార్పు చేయుచూ ఆదేశాలు జారీ చేసినారు.

పై ఉత్తర్వులను అనుసరించి అసెస్‌మెంట్ నెం. 1073085463 గల ఆస్తికి సంబంధించిన ఆస్తి పన్ను యొక్క పేరు మార్పు "కృష్ణా జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం" నుండి "సర్వోదయ ట్రస్ట్" పేరు మీదకు మార్పు చేయుటకుగాను సదరు ట్రస్ట్ వారు మ్యుటేషన్ చార్జీలు చెల్లించవలసియున్నది, కానీ, సాధారణ కేసులలో వలె రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇందులో లేనందున మరియు ఇది కేవలం పేరు మార్పు మాత్రమే అయినందున, అలాగే ఆ ట్రస్ట్ కేవలం సామాజిక ప్రయోజనకరమైన ధార్మిక కార్యకలాపాలను చేపట్టడానికి మాత్రమే ఏర్పాటు చేయబడినందున, సదరు ట్రస్ట్ వారు చెల్లించవలసిన మ్యుటేషన్ ఛార్జీల మినహాయింపు కోరుతూ "సర్వోదయ ట్రస్ట్" గా పేరు మార్పు చేయుటకు గాను స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.A.C-II/A9-114017/2025)

27/326- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-III పరిధి లోని వార్డు నెం. 17 నందు శ్రీ వి.వి బసవయ్య గారికి (SS Convention) Assessment No.'s 1073107501, 1073107487, 1073107486, 1073109929 & 1073109931 లకు గాను ది:01-10-2018 (2018-19/2) నుండి ఆస్తి పన్ను పెంపుదల చేయుచూ ది:15-02-2019న స్పెషల్ నోటీసులు జారీ చేయగా అందుపై పన్ను తగ్గించవలసిందిగా తేది: 27-3-2019న శ్రీ వి.వి బసవయ్య గారు రివిజన్ పిటిషన్ దాఖలు చేయగా విచారణ నిర్వహించిన పిమ్మట సదరు ఆస్తి పన్ను తగ్గించుటకు వీలు పడదని, ది:13-06-2019న ఈ కార్యాలయము ద్వారా అర్జీదారునికి ఎండార్స్ మెంట్ ద్వారా తెలియచేయడమైనది.

దరిమిలా, అర్జీదారుడు సదరు విషయముపై CMA No. 1/2019 ద్వారా గౌరవనీయ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయవాడ గారి కోర్టు లో దావా వేయగా సదరు దావా పై 18-6-2024 న కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయుచూ HMC Act. ప్రకారము పన్ను విధించుటలో నగరపాలక సంస్థ విఫలమైనదనియూ, నిబంధనలకు అనుకూలముగా పన్ను పెంపు విషయము జరగలేదనియూ భావించుచూ నగరపాలక సంస్థ వారు రివిజన్ పిటిషన్ పై జారీ చేసిన ఎండార్స్ మెంట్ నెం.A11-113770/19, dt.13-6-2019 ద్వారా రూ.3,80,455/- మొత్తము 5 అసెస్మెంట్స్‌కు అర్ధ సంవత్సరమునకు జారీ చేసిన దానిని పక్కన పెట్టవలసినది (setting aside) గా తీర్పు ఇచ్చియున్నారు.

సదరు JUDGEMENT పై అప్పీలు వేయుటకు గాను MSC గారికి లీగల్ ఒపీనియన్ కొరకు పంపగా అప్పీల్ చేయుటకు గ్రౌండ్స్ ఏమియునూ లేవని ది.14.10.2024న తెలియజేసియున్నారు. కావున సదరు CMA.నెం.1/2019 పై Senior Civil Judge వారు ఇచ్చిన తీర్పును అమలు పరచవలసియున్నది.

G.O Ms. No.198/MA & UD (J1) Department dt.24.11.2020 ద్వారా ఆస్తి పన్ను వసూలు మరియు మదింపు కోసం నిబంధనల నోటిఫికేషన్ జారీ చేయుట జరిగినది. సదరు నోటిఫికేషన్ నందలి "లెవీ అండ్ అసెస్మెంట్ & ఆస్తి పన్ను నియమాలు, 2020 రూల్ 3 (n) ప్రకారం, అపార్ట్ మెంట్లకు ఆస్తి పన్ను విధించునప్పుడు సదరు భవనము యొక్క మొత్తం ప్లింత్ ఏరియాలో సెల్లార్ల ప్లింత్ ఏరియాను కూడా కలిపి పరిగణించవలసినదిగా సూచించబడియున్నది. ఈ విధానము ది.01-04-2021 నుండి అమలులోనికి వచ్చియున్నది (C.V.System). అందువలన, పైన పేర్కొన్న G.O నందలి రూల్స్ ప్రకారము సదరు ఆస్తి యొక్క సెల్లార్లకు ఆస్తి పన్ను విధించవచ్చును.

ది.18.6.2024వ తేదీన గల గౌరవ న్యాయస్థానము వారి తీర్పు ఆధారముగా, సదరు ఆస్తి యజమాని శ్రీ వల్లూరు వెంకట బసవయ్య గారు, ది.28.6.2024న గల వారి లేఖ ద్వారా, డిమాండు నోటీసు ప్రకారం తాను పన్ను విధించిన నాటి నుంచీ అనగా 2018-19/2 నుండి 2023-2024/2 వరకు అన్ని పన్నులూ చెల్లించినట్లు పేర్కొని, గౌరవనీయపైన సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడ, CMA no.1/2019లో గల వారి ఉత్తర్వుల ప్రకారం, తాను 2018-19/2 నుండి 2023-24/2 వరకూ సెల్లార్ లకు చెల్లించిన ఆస్తిపన్ను మొత్తమును, గ్రౌండ్, మొదటి అంతస్తులకు గల అసెస్మెంట్ నెం. 1073107487, 1073107486 & 1073109929 లకు గాను 2024-25/1 నుండి 2025-26/2 వరకు చెల్లించవలసిన వాయిదాల నిమిత్తము సర్దుబాటు

చేయవలసినదిగా అభ్యర్థించియున్నారు. కానీ ఆ విధంగా సెల్లార్ అంతస్తులకు చెల్లించిన అదనపు పన్నును సెల్లార్ అంతస్తులకు మాత్రమే సర్దుబాటు చేయవలెను కానీ, గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ లకు గల ఆస్తులకు సర్దుబాటు చేయుటకు అవకాశము లేదు. సదరు యజమాని చెల్లించిన ఆస్తిపన్ను వివరములను ఈ క్రింది పట్టిక ద్వారా వివరించడమైనది.

| క్రమ సంఖ్య | చెల్లించిన పన్ను కాలం | సెల్లార్ అసెస్మెంట్ నంబరు లకు పన్ను చెల్లింపు రూపాయిలలో | |
|---|---|---|---|
| | | 1073107501 | 1073109931 |
| 1 | 2018-19/2 | 1,20,045 | 1,20,045 |
| 2 | 2019-20/1 | 1,20,045 | 1,20,045 |
| 3 | 2019-20/2 | 1,20,045 | 1,20,045 |
| 4 | 2020-21/1 | 1,20,045 | 1,20,045 |
| 5 | 2020-21/2 | 1,20,045 | 1,20,045 |
| మొత్తము | | 6,00,225/- | 6,00,225/- |
| 6 | 2021-22/1 | 1,38,052 | 1,38,052 |
| 7 | 2021-22/2 | 1,38,052 | 1,38,052 |
| 8 | 2022-23/1 | 1,58,760 | 1,58,760 |
| 9 | 2022-23/2 | 1,58,760 | 1,58,760 |
| 10 | 2023-24/1 | 1,82,574 | 1,82,574 |
| 11 | \| 2023-24/2 | 1,82,574 | 1,82,574 |
| మొత్తము | | 9,58,772 | 9,58,772 |

పై పట్టిక ప్రకారము, శ్రీ వల్లూరు వెంకట బసవయ్య రెండు సెల్లార్ లకు ఆస్తిపన్ను విధించిన తేదీ నుండి అనగా 2018-19/2 నుండి 2020-21/2 వరకు రూ.12,00,450/- చెల్లించియున్నారు. G.O Ms.No.198 ది:24-11-2020 ప్రకారము సెల్లార్ అంతస్తులకు ఆస్తి పన్ను చెల్లించవలసియున్నందున శ్రీ వల్లూరి వెంకట బసవయ్య (SS కన్వెన్షన్ యజమాని) గారి ఆస్తి యొక్క రెండు సెల్లార్ కు 2021-22/1 నుండి 2023-24/2 వరకు ఆస్తి పన్ను చెల్లించియున్నారు. 2024-25/1 నుండి పన్ను చెల్లించవలసియున్నది.

గౌరవనీయమైన న్యాయస్థానం వారు ది.18-09-2024న C.M.A నెం. 1/2019 నందు గల కోర్టు ఉత్తర్వుల ప్రకారం 2018-19/2 నుండి 2020-21/2 వరకు చెల్లించిన రూ.12,00,450/- లను 2024-25/1 నుండి 2025-26/2 వరకు చెల్లించవలసిన ఆస్తి పన్నును ఈ క్రింది విధముగా సర్దుబాటు చేయవలసియున్నది.

| క్రమ సంఖ్య | అసెస్మెంట్ | ఆస్తి పన్ను చెల్లించవలసిన వ్యవధి | అసలు ఆస్తి పన్ను మొత్తం రూ. | విధించిన వడ్డీ రూ. | సర్దుబాటు కోసం ఆస్తి పన్ను మొత్తం రూ. | సర్దుబాటు పోను చెల్లించవలసిన ఆస్తి పన్ను రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 1073107501 | 2024-25/1 to 2025-26/2 | 9,02,828 | 2,00,714 | 6,00,225 | 3,02,603 |
| 2 | 1073109931 | 2024-25/1 to 2025-26/2 | 9,02,828 | 2,00,714 | 6,00,225 | 3,02,603 |

కావున, గౌరవనీయమైన న్యాయస్థానం తీర్పుకు అనుగుణముగా శ్రీ వల్లూరి వెంకట బసవయ్య (SS కన్వెన్షన్) గారి అసెస్మెంట్ నెం. 1) 1073107501, 2) 1073109931 లకు గాను 2024-25/1 నుండి 2025-26/2 వరకు చెల్లించవలసిన అసలు మొత్తం రూ.18,05,656/- లలో 2018-19/2 నుండి 2020-21/2 వరకు చెల్లించిన రూ.12,00,450/- లను సర్దుబాటు చేయగా మిగిలిన మొత్తమును రూ.6,05,206/- వసూలు చేయుటకు గాను మరియు వడ్డీ రూపములో ఉన్న మొత్తము రూ.4,01,428/- లను పూర్తిగా మినహాయింపు ఇచ్చు విషయములోనూ తగు నిర్ణయము తీసుకొనుటకు స్థాయి సంఘము వారిని కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచన ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.A11-113770/25 E.No.106258)

28/327- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2025-J2, Dt. 31.12.2025 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘం వారి అనుమతి తీసుకోవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt:17.11.2025 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘం వారి Ratification తిసుకోవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ ప్రాజెక్ట్ డివిజన్-II ఎలక్ట్రికల్ (D.P Stations and STP's) ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.06.2023 నుంచి 31.08.2025 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 95 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ ప్రాజెక్ట్ డివిజన్-II ఎలక్ట్రికల్ (D.P Stations and STP's) ఇంజనీరింగ్ విభాగము నందు dt.01.06.2023 నుంచి 31.08.2025 వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన 95 అత్యవసర పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘం వారి Ratification ఆమోదము కొరకు ముందుంచడమైనది.
(Rc.E-3/112238/2023)

29/328- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో SHG నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ఫ్యాషన్ గార్మెంట్స్ తయారీ నందు శిక్షణ ఇచ్చుటకు మరియు వారి ఆర్ధిక స్థితి గతులను అభివృద్ధి పరచుటకు విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానందరెడ్డి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు 2005 నుండి శిక్షణా కేంద్రము నిర్వహించబడుచున్నది.

బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ నందు నిర్వహించుచున్న శిక్షణా కేంద్రమునకు ఇన్స్ట్రక్టర్ గా శ్రీ కోలా సత్యనారాయణ రూ.13000/- లు గౌరవ వేతనము తో పనిచేయుచున్నారు. వీరి సేవలను స్థాయి సంఘము తీర్మానము నెం.SC/2024-2025/27, ది.26-07-2024 ప్రకారం ది.02-02-2025 నుండి 31-12-2025 వరకు 11 నెలల కాలం పాటు పొడిగించియున్నారు. ఈ కాల పరిమితి ది.31-01-2026 తో ముగియనున్నది.

శ్రీ కోలా సత్యనారాయణ ఇన్స్ట్రక్టర్ ది. 19-01-2025 న తన అర్జీ ద్వారా విజయవాడ చుట్టుగుంట కాంప్లెక్స్ నందు SHG మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కలిపించుటకు రెడీమేడ్ ఫ్యాషన్ డిజైన్ నందు శిక్షణ ఇచ్చుచున్నానని తనను ఇన్స్ట్రక్టర్ గా ది. 01-02-2026 నుండి 31-12-2026 వరకు కాంట్రాక్టు కాలపరిమితి పొడిగించవలసినదిగా తన అర్జీనందు కోరియున్నారు.

కావున శ్రీ కె. సత్యనారాయణ గారి సేవలను ఒక రోజు అనగా ది.01-02-2026న నిలుపుదల చేసి మరొక 11 నెలలు కాలము పాటు అనగా ది. 02-02-2026 నుండి 31-12-2026 వరకు వీరి కాలపరిమితి పొడిగించుటకు మరియు వారిని కాంట్రాక్టు పద్ధతి పై జీతం రూ. 13,000/- లు చెల్లించుటకు స్థాయి సంఘము వారి ఆమోదం కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి. యు4-16388/2004)

30/329- స్థాయి సంఘము వారి తీర్మానము నెం: SC/2024-2025/77 Dt: 30-10-2024 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అంగీకారము తెలిపిన 6 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలలో పారిశుధ్య నిర్వహణ నిమిత్తం 19 మంది పారిశుధ్య పనివారలను సదరు RWA వారే ఒక సంవత్సరము కాలముపాటు నియమించుకొనుటకు గాను , అందుకు అగు మొత్తము వ్యయములో కార్పొరేషన్ వారు 50% మరియు RWA అసోసియేషన్ కాలనీ వారు 50% కాంట్రిబ్యూషన్ చెల్లింపు పద్ధతిపై 19 మంది పనివారలకు వేతనములు చెల్లించుటకు గాను ఒక్కరికి నెలకి 21,000/- లు చొప్పున 19 మంది పారిశుధ్య కార్మికులకు ఒక్క నెలకు రూ.3,99,000/- చొప్పున, సంవత్సరమునకు అగు ఖర్చు మొత్తము రూ.47,88,000/- దీని నిమిత్తము కార్పొరేషన్ వారి వాటా 50% ప్రకారము ఒక్క నెలకు రూ.1,99,500/-లు చొప్పున

సంవత్సరమునకు రూ.23,94,000/-ల మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి చెల్లించుటకు తీర్మానించియున్నారు.

ప్రస్తుతము ఐదు (5) రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీల వారు మాత్రమే ముందుకు వచ్చి 50% కాంట్రిబ్యూషన్ చెల్లింపు పద్ధతి పై పారిశుధ్య పనివారలను వారి కాలనీలలో నియమించుటకు అంగీకరించినారు. సదరు 5 రెసిడెన్షియల్ వెల్ఫేర్ కాలనీలలో మొత్తము 18 మంది పారిశుధ్య పనివారలను నియమించియున్నారు. ప్రస్తుతము గవర్నమెంట్ వారి ఉత్తర్వుల ప్రకారం పారిశుధ్య పనివార్లకు ఒక్కరికి నెలకి 21,000/- లు చొప్పున చెల్లించ వలయును. కావున 18 మంది పారిశుధ్య పనివార్లకు ఒక్క నెలకు రూ.3,78,000/- చొప్పున, సంవత్సరముకు అగు ఖర్చు మొత్తము రూ.45,36,000/- అగును. ఇందు కార్పొరేషన్ వారి వాటా 50% ప్రకారము ఒక్క నెలకు రూ.1,89,000/-లు చొప్పున సంవత్సరమునకు రూ.22,68,000/-ల మొత్తమును చెల్లించవలసివున్నది. సదరు ఐదు (5) రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీల వివరములను ఈ క్రింద తెలియజేయటమైనది.

| Sl No. | Div No. | Name of the RWA | No. of Workers allotted | Wages payable to each worker per month | Total Monthly wages payable | 50% Contribution Per Month | Total Yearly 50% Contribution |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 10 | Teachers Colony Welfare Association | 4 | 21000 | 84000 | 42,000 | 5,04,000 |
| 2 | 10 | Kasturi Poornachandra Rao Nagar Welfare Committee | 3 | 21000 | 63000 | 31,500 | 3,78,000 |
| 3 | 8 | Sri Raghu Rama Street Welfare Association | 2 | 21000 | 42000 | 21,000 | 2,52,000 |
| 4 | 10 | R.T.C Colony Vasula Welfare Committee | 6 | 21000 | 126000 | 63,000 | 7,56,000 |
| 5 | 10 | Nagarjuna Nagar Colony Welfare Association | 3 | 21000 | 63000 | 31,500 | 3,78,000 |
| | | **Total** | **18** | | **3,78,000** | **1,89,000** | **22,68,000** |

కావున, పైన తెలియజేసిన విధముగా సదరు 5 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలలో 50% కాంట్రిబ్యూషన్ చెల్లింపు పద్ధతిపై 18 మంది పారిశుధ్య పనివార్లను RWA వారే ఒక్క సంవత్సర కాలము పాటు అనగా 01-04-2026 నుండి 31-03-2027 వరకు నియమించుకొనుటకుగాను మరియు సదరు 18 మంది పారిశుధ్య కార్మికులకు చెల్లించవలసిన మొత్తము ఖర్చులో కార్పొరేషన్ వారి వాట 50% ప్రకారము ఒక్క నెలకు రూ.**1,89,000**/-లు చొప్పున సంవత్సరమునకు రూ.**22,68,000**/-ల మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.F2-114064/2020)

31/330- విజయవాడ నగరపాలక సంస్థ సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-01-2026 నుండి ది.31-01-2026వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, ఫ్లోర్ లీడర్ గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**తేది.23-02-2026 శనివారం సాయంత్రం గం.04-00 లకు జరుగు స్థాయీ సంఘ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

32/331- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ (IGMC) స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.26ను షెడ్యూల్ తెగల (ST) వారికి లీజుకు కేటాయించుటకు ది.24-01-2026న దినపత్రిక నందు టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము, పై తెలిపిన షాపుకు సంబంధించిన లీజు వివరములను టెండరుదారులు టెండర్లు వేయుటకు వీలుగా ఈ-ఆక్షన్ పోర్టల్ నందు అప్ లోడ్ చేయడమైనది. తదుపరి, ది.10-02-2026న ఈ-ఆక్షన్ (e-Auction) ఆన్లైన్ పోర్టల్ ను తెరవగా, షాపు నెం.26 (ST)నకు ఆరుగురు (6) బిడ్డర్లు టెండర్లు దాఖలు చేయగా, టెండరు నిబంధనల ప్రకారము ఆఫీసు వారు సూచించిన ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్, షెడ్యూల్ కులముల ధృవ పత్రం మరియు బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మొదలైన పత్రములు సమర్పించియున్నందున, ఆరుగురు (6) బిడ్డర్లు ఈ-ఆక్షన్ నందు పాల్గొనుటకు అర్హత పొందియున్నారు. తదుపరి, సదరు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు ది.12-02-2026న జరిగిన టెండరు-కం-బహిరంగ వేలము నందు పాల్గొనిన బిడ్డర్ల వివరములు మరియు వారు కోట్ చేసిన వివరములను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.26 (ST) (Tender ID No.25526):**

| వ నెం. | షాపు నెం., & విస్తీర్ణము చ.అ. లలో | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | ఈ-టెండరులో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | ఈ-ఆక్షన్ లో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 26 (ST) & 144 చ.అ.లు | Bhukya Vamshi, S/o B.Megya, Talangana-508233. Cell No.7097826213. | 3,69,216/- | -- | **18,39,216/-** | 92,305/- | 360/- | **H1 Bidder** |
| 2 | | Nenavath Ganesh Naik, S/o Nenavath Srinu Naik, Guntur-522003. Cell No.8328366549. | 3,69,216/- | 17,50,000/- | **18,34,216/-** | 92,305/- | 360/- | **H2 Bidder** |
| 3 | | Medhur Subratho, Bommuluru, Nuzvid-521105. Cell No.8639898717. | 3,69,216/- | 17,45,000/- | **17,29,216/-** | 92,305/- | 360/- | -- |
| 4 | | Banothu Sujatha, A.Konduru, NTR Dist. Cell No.9703092341. | 3,69,216/- | 15,00,000/- | **15,49,216/-** | 92,305/- | 360/- | -- |
| 5 | | Banavathu Sravani Bai, D/o Ramarao, Kilesapuram-508233. Cell No.9398877313 | 3,69,216/- | -- | **13,74,216/-** | 92,305/- | 360/- | |
| 6 | | Obbani Durgaprasad, S/o O.Yesupadam, Maanikonda, Krishna Dist. Cell No.9502255403 | 3,69,216/- | -- | **6,34,216/-** | 92,305/- | 360/- | |

పై తెలిపిన పట్టిక నందు ఈ-టెండరు నందు షాపు నెం.26 (ST)నకు రూ.18,39,216/-లను శ్రీ భుక్యా వంశీ, S/o. బి.మెగ్య వారు హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసి హెచ్చు టెండరుదారులుగా నిలిచియున్నారు.

IGMC స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.26 (ST)నకు ఈ-టెండరు నందు హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ శ్రీ భుక్యా వంశీ, S/o. బి.మెగ్య వారి యొక్క టెండరును ఆమోదించిన యెడల, ఈ క్రింది పట్టికలో తెలిపిన విధముగా విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లింపులు చేసిన తదుపరి సదరు షాపును స్వాధీనపరచబడును.

| వ. నం. | షాపు నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ. | చెల్లించిన EMD రూ. | చెల్లించవలసిన గుడ్ విల్ రూ. | చెల్లించవలసిన GST రూ. | చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ (6నెలల అద్దె) రూ. | చెల్లించవలసిన బ్యాంకు గ్యారంటీ (6నెలల అద్దె) రూ. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 26 (ST) | శ్రీ భుక్యా వంశీ, S/o బి.మెగ్య | 18,39,216/- | 32,605/- | 18,06,611/- | 3,31,059/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 2,160/- (నెల అద్దె రూ.360 X 6) | 2,160/- (నెల అద్దె రూ.460 X 6) |

కావున, IGMC స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.26(ST)ను హెచ్చు టెండరుదారురాలైన శ్రీ భుక్యా వంశీ, S/o. బి.మెగ్య వారికి పై పట్టికలో తెలియజేసిన విధముగా చెల్లింపు చేసిన తదుపరి, నెలసరి అద్దె + అమలులో వున్న GST రేట్లతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N5-102034/2021 – E.No.49786)

23/2/26

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

23/02/26

23.2.26

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె.ప్రభుదాస్,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి,
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 05-03-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

దీ.23-02-2026 సోమవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,
5/3/26
సెక్రటరీ i/c.

05/03/26
5.3.26

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
" కమీషనరు గారి టేబుల్ నకు.

**దీ.23-02-2026న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 300 | ధృవీకరించడమైనది. |
| 2 / 301 | ఆమోదించడమైనది. |
| 3 / 302 | ఆమోదించడమైనది. |
| 4 / 303 | ఆమోదించడమైనది. |
| 5 / 304 | ఆమోదించడమైనది. |
| 6 / 305 | ఆమోదించడమైనది. |
| 7 / 306 | తిరస్కరించడమైనది. |
| 8 / 307 | ఆమోదించడమైనది. |
| 9 / 308 | ఆమోదించడమైనది. |
| 10 / 309 | ర్యాటిఫై చేయడమైనది. |
| 11 / 310 | ఆమోదించడమైనది. |
| 12 / 311 | వాయిదా వేయడమైనది. |
| 13 / 312 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 14 / 313 | ర్యాటిఫై చేయడమైనది. |
| 15 / 314 | ఆమోదించడమైనది. |
| 16 / 315 | ఆమోదించడమైనది. |
| 17 / 316 | ఆమోదించడమైనది. |
| 18 / 317 | ఆమోదించడమైనది. |
| 19 / 318 | ర్యాటిఫై చేయడమైనది. |
| 20 / 319 | M/s.ఉషోదయ పబ్లికేషన్ పేరుతో కలిగిన అసెస్మెంట్ నెంబర్లు: 1073111067 మరియు 1073111068 లపై ది.01-04-2024 నుండి ది.31-03-2026 వరకు గల ఆస్థి పన్ను బకాయిలను మరియు పై తెలిపిన 2 అసెస్మెంట్ లను కూడా పూర్తిగా రద్దు చేయుచూ ది.01-04-2024 నుండి సదరు ఆస్థికి స్థల యజమాని అయినటువంటి శ్రీ వల్లూరి వెంకట రామకృష్ణ, S/o.వెంకటేశ్వర రావు గారి పేరుతో ఖాళీ స్థలపు పన్ను విధించుటకు గాను ఆమోదించుచూ తీర్మానించడమైనది. |
| 21 / 320 | ఆమోదించడమైనది. |
| 22 / 321 | ఆమోదించడమైనది. |
| 23 / 322 | ఆమోదించడమైనది. |
| 24 / 323 | ఆమోదించడమైనది. |
| 25 / 324 | ఆమోదించడమైనది. |
| 26 / 325 | ఆమోదించడమైనది. |
| 27 / 326 | ఆమోదించడమైనది. |
| 28 / 327 | ర్యాటిఫై చేయడమైనది. |
| 29 / 328 | ఆమోదించడమైనది. |
| 30 / 329 | ఆమోదించడమైనది. |
| 31 / 330 | రికార్డు చేయడమైనది. |
| **అదనపు ఎజెండా** | |
| 32 / 331 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

5/3/26
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

05/03/26

5.3.26

ఎజెండా లోని 31/330 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-1-2026 నుండి 31-1-2026 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 1-1-2026 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-1-2026 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 3,45,18,094 | 13,80,10,553 | 17,25,28,647 | 15,50,73,540 | 1,74,55,107 |
| b | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 11,42,50,758 | 7,68,85,473 | 19,11,36,231 | 9,99,05,986 | 9,12,30,245 |
| 2 | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 0 | 0 | 0 | 0 | 0 |
| 3 | అమృత్ పధకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్ధిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 5,61,41,050 | 0 | 5,61,41,050 | 0 | 5,61,41,050 |
| 5 | 15 వ ఆర్ధిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 196,86,87,341 | 0 | 196,86,87,341 | 0 | 196,86,87,341 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 8,60,591 | 0 | 8,60,591 | 0 | 8,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్లు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 16,06,651 | 0 | 16,06,651 | 0 | 16,06,651 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 1,24,751 | 0 | 1,24,751 | 0 | 1,24,751 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పధకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 15 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 39,34,523 | 0 | 39,34,523 | 0 | 39,34,523 |
| 16 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |
| 17 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 18 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-1-2026 నుండి 31-1-2026 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 1-1-2026 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-1-2026 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 19 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 20 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 21 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 22 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | 0 | 50,60,788 | 0 | 50,60,788 |
| 23 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 24 | దుర్గగుడి అభివృద్ధి నిధులు (దసరా మెయిన్ టెన్స్) | 7,39,051 | 30,00,000 | 37,39,051 | 34,13,932 | 3,25,119 |

| 01-1-2026 నుండి 31-1-2026 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక (3) | | |
|---|---|---|
| **వ.నెం.** | **జమలు** | **మొత్తం (రూ.)** |
| 1 | పన్నులు | 8,55,29,726 |
| 2 | ఇతర పన్నులు | 3,75,97,569 |
| 3 | క్లాప్ వెహికల్స్ అమౌంట్ PD ఎకౌంటు నుండి బదిలీ | 1,48,56,634 |
| 4 | డిస్ప్లే డివైజ్ ఫీజు | 51,80,000 |
| 5 | ఇతరములు | 7,17,32,097 |
| | **మొత్తం** | **21,48,96,026** |
| | **<u>ఖర్చులు</u>** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 6,27,95,426 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 48,26,810 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,41,200 |
| 4 | జీత భత్యములు | 60,61,740 |
| 5 | ఇ.ఎస్.ఐ మరియు ఇ.పి.ఫ్ చెల్లింపులు | 47,06,204 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 75,17,145 |
| 7 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 9,01,592 |
| 8 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 20,00,000 |
| 9 | పి. అర్.ఓ. గౌరవ వేతనము | 39,700 |
| 10 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,61,53,390 |
| 11 | లీగల్ సెల్ "సీ" బిల్లులు | 24,750 |
| 12 | ఇంజనీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 7,44,130 |
| 13 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 1,09,701 |
| 14 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 16,54,948 |
| 15 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 38,033 |
| 16 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 12,85,472 |
| 17 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,03,630 |
| 18 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 29,269 |
| 19 | యు సి డి సెక్షన్ "సీ" బిల్లులు | 5,14,500 |
| 20 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 9,42,345 |
| 21 | టెలిఫోన్ బిల్లులు | 1,70,523 |
| 22 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 3,48,09,882 |
| 23 | పోస్టల్ స్టాంపులు కొనుగోలు | 9,000 |
| 24 | CPS ఎంప్లాయిస్ షేర్ | 37,09,232 |
| 25 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 8,84,918 |
| 26 | ఎస్.బి.ఐ లోన్ చెల్లింపులు | 44,00,000 |
| | మొత్తము | **15,50,73,540** |

4

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 1-1-2026 నుండి 31-1-2026 వరకు పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| **వ.నెం.** | **వివరములు** | **మొత్తం (రూ.)** |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 9,99,05,986 |
| | **మొత్తము** | **9,99,05,986** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

20/2/26

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

20/02/26

20.2.26